## మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

కోదాడ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోదాడ/మోతె ఆగస్టు 14 : మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం కోదాడ పట్టణం, మోతె మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కోదాడలో మాజీ ఎంపీపీ కవిత, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్, కర్ల సుందర్‌బాబు, కాసాని మల్లయ్యగౌడ్, మాదాల ఉపేందర్, గంధం మల్లయ్య, సంగిశెట్టి గోపాల్, సుంకర అభినాయుడు , పాల్గొనగా.. మోతెలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుగులోతు శంకరనాయక్, పర్సు మల్సూర్‌గౌడ్, రవిగౌడ్, ముత్తయ్య, గంగులు, దేవుల జెంజిరాల సుధాకర్, భిక్షం పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుపై ఆర్డీఓ విచారణ

రావిపహాడ్ రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న అధికారులు

పాలకవీడు, ఆగస్టు 14 : మండలంలోని కల్మటితండా గ్రామానికి చెందిన వడిత్యా సుధాకర్, జాన్‌పహాడ్ దర్గాకు చెందిన స్వామి అనే రైతులు రావిపహాడ్ గ్రామశివారు పరిధిలో తమ పంట పొలాల్లో దక్కన్ సిమెంట్ బ్లాస్టింగ్ సమయంలో బండ రాళ్లు పడుతున్నాయని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయి పరిశీలించినట్లు ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఏడీఈ రామరాజు, ఇన్‌చార్జి తాసీల్దార్ కమలాకర్, అటవీ సెక్షన్ అధికారి మల్లేశ్, డివిజన్ సర్వేయర్ వంశీధర్ ఉన్నారు.

## బియ్యం గింజపై జాతీయ జెండా



సైదులు

కోదాడ, ఆగస్టు 14 : పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమల పాకుల సైదులు బియ్యం గింజపై నాలుగు మిల్లీమీటర్ల ఎత్తు గల జాతీయ జెండాను ఆవిష్కరించాడు. గతంలో ఈయన ఆవ గింజ, నువ్వుల గింజపై జాతీయ జెండాతో పాటు 51 బియ్యపు గింజలపై జాతీయ గీతాన్ని పొందుపర్చి పలువురి ప్రశంసలు పొందారు.

### హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కోదాడటౌన్, ఆగస్టు 14: పట్టణంలో కళాశాల విద్యార్థులతో కలిసి సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు కవితాఅమరేందర్‌రెడ్డి, ప్రసాద్‌రావు, జనార్దన్, ఎంఎల్ఎన్ రెడ్డి, రాధిక అచ్యుత్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దేశభక్తి పెంపొందించడమే ఐవీఓ లక్ష్యం : రవీందర్‌రావు

కోదాడటౌన్, ఆగస్టు 14 : అందరిలో దేశభక్తి పెంపొందించడమే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యం అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉజ్జిని రవీందర్‌రావు అన్నారు. కోదాడ పట్టణంలోని వాయిలింగారం రోడ్డులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద అడుగుల జాతీయ జెండా నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ఐవీఓ జిల్లా అధ్యక్షుడు, స్టేట్ కోఆర్డినేటర్ గుండా మధుసుదన్‌రావు, ఇతర సభ్యులతో కలిసి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుండపునేని నాగేశ్వర్‌రావు, జగని ప్రసాద్, జగని ప్రసాద్ పాల్గొన్నారు.

## నిందితుడిని శిక్షించే వరకు సమ్మె వీడేది లేదు : జూడా

సూర్యాపేట దవాఖాన ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న డాక్టర్లు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 14 : కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడి చేసి హత్య చేసిన ఘటనలో నిందితుడిపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణ జూనియర్ డాక్టర్లు బుధవారం సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం విధులు బహిష్కరించి స్థానిక ప్రభుత్వ జనరల్ దవాఖాన ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సమాజంలో డాక్టర్లకు రక్షణ కరువైందని, కఠినమైన చట్టాలు తీసుకొచ్చి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. సమ్మెలో 144మంది జూనియర్ డాక్టర్లు, సీనియర్లు 45మంది, పీజీ విద్యార్థులు 30మంది పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గిరిధర్, జూనియర్ డాక్టర్లు రంజిత్, అజయ్, వంశీ, సునీత, రుచిత, అన్వేష, రాజు, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు మొక్కల ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి

● మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

పాఠశాలలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 14 : విద్యార్థులకు విద్యతో పాటు పర్యావరణం, ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, హెచ్ఎం పద్మ, డీఎస్ఓ దేవరాజ్, ఎర్రంశెట్టి రాంబాబు, శంకర్, శివకుమార్, విశ్వజ్ఞ చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ప్రమాణస్వీకారం

బొడ్రాయిబజార్, ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని క్రీస్తు సంఘం చర్చిలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా పాస్టర్స్ చైర్మన్ మామిడి సామ్‌సన్, ఎన్నికల కమిటీ చైర్మన్ డాక్టర్ సాయిని జాకబ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా మీసాల ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కాసర్ల శ్యాంసుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొత్తపల్లి ఆంధ్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.ప్రసన్నకుమార్, సహాయ కార్యదర్శిగా మీసాల జ్యోతిబాబు, కోశాధికారి పుల్లూరి డానియేల్ ప్రమాణస్వీకారోత్సవం చేశారు. గుంటూరు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి.మరియన్న, పి.సజీవ, యు.మత్తయ్య, పి.కొర్నెల్ పాల్, నిర్మల్ బాబు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం ఎంపీడీఓగా పవన్‌కుమార్

అర్వపల్లి, ఆగస్టు 14 : జాజిరెడ్డిగూడెం ఎంపీడీఓగా పవన్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చింతలపాలెం మండలం నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రజల సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

## సోలార్ విద్యుత్‌పై సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి : శ్రీనివాస్‌గుప్తా

బొడ్రాయిబజార్, ఆగస్టు 14 : సోలార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శివసాయి మార్కెటింగ్ డైరెక్టర్ బుద్దా శ్రీనివాస్‌గుప్తా అన్నారు. స్థానిక మమత ఇన్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై బుధవారం అవగాహన కల్పించి మాట్లాడారు. సూర్యాపేటలో ప్రతి ఇంటికి సోలార్ అందించేందుకు రూ.78వేల సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. సోలార్ ఏర్పాటుకు రూ.2లక్షల 6వేలు అవుతుందని, సబ్సిడీ పోను రూ.లక్ష 30వేలకు సోలార్ అమరుస్తామని తెలిపారు. దీని ద్వారా నెలకు రూ.300ల నుంచి 400ల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకొని ఇంటి అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మేనేజర్ జి.వి.గుప్తా, బైరు రమేశ్, మాశెట్టి భాస్కర్, నక్క రాజు, గోవింద్‌రెడ్డి, బైరెడ్డి సత్యనారాయణ, దాసరి సతీష్ ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత

నేరేడుచర్ల : పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న మహిళతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత

నేరేడుచర్ల, ఆగస్టు 14 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత అన్నారు. నేరేడుచర్ల పీహెచ్‌సీని బుధవారం ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరేడుచర్ల, పాలకవీడు ఉమ్మడి మండలంలో ఇప్పటి వరకు ఆరు డెంగ్యూ కేసులు నమోదయ్యాయన్నారు. శూన్యపహాడ్‌లో 2, శివాజీనగర్-3, పాత నేరేడుచర్ల -1 కేసు నమోదైందని ఆయా ప్రాంతాల్లోని 50మీటర్ల చుట్టు పక్కల శానిటేషన్ చేసినట్లు పేర్కొన్నారు. నేరేడుచర్ల పీహెచ్‌సీలో బుధవారం 92 ఓపీలు రాగా వీరందరు సీజనల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని, టైఫాయిడ్ చికెన్‌గున్యలాంటి కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. జనవరి నుంచి ఆగస్టు వరకు 31 టీబీ కేసులు నమోదు కాగా ఈ నెలలో కేవలం ఒకే ఒక్క కేసు నమోదైందన్నారు. పీహెచ్‌సీలో ఒక్కరే స్టాఫ్ నర్స్ ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదనంగా మరొకరిని మంజూరు చేయాలని, దవాఖానలో టాయిలెట్స్ లేవని వైద్యాధికారి నాగిని ఏసీ లత దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపాలిటీ నిధుల నుంచి టాయిలెట్స్ నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డిని ఆదేశించారు. అంతకముందు రికార్డులను తనిఖీ చేసి, వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ల్యాబ్, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించి పేషంట్లతో మాట్లాడారు. టౌన్‌హాల్ సమీపంలో మొక్కలు నాటి, తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ధరణిపై వస్తున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్, సీహెచ్ఓ శ్రీనివాస్ ఉన్నారు.

### గోపాలపురంలో వైద్య బృందం పరిశీలన

గోపాలపురంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ తనిఖీలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురం గ్రామంలో విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో బుధవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ వైద్యసిబ్బందితో కలిసి పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి జ్వరం బాధితుల నుంచి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణానికి భూమిపూజ

భూమి పూజ చేస్తున్న టీజీపీ ఎస్‌సీ డైరెక్టర్ రజినికుమారి

అర్వపల్లి, ఆగస్టు 14 : మండల పరిధిలోని తిమ్మాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రంథాలయ నిర్మాణానికి బుధవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ డైరెక్టర్ పాల్వాయి రజినికుమారి భూమిపూజ చేశారు. గతంలో డాక్టర్ ఐశ్వర్య.. అచ్యుత్ జ్ఞాపకార్థం రూ.5లక్షలు విరాళం ప్రకటించగా నిర్మాణానికి ఖర్చు భరిస్తానని ప్రకటించారు. అదేవిధంగా స్థానిక ఎంపీపీఎస్‌లో అంగన్‌వాడీ పిల్లలకు అక్షరం ఫౌండేషన్ అధ్వర్యంలో పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, రత్నం లక్ష్మాజి, ఆవుల నాగరాజు, సోమరాజు, మల్లేశ్, లక్ష్మణ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: ఎంఈఓ

క్రీడాకారులకు జెర్సీ పంపిణీ చేసిన ఎంఈఓ ఛత్రునాయక్

నేరేడుచర్ల (గరిడేపల్లి) ఆగస్టు 14 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంఈఓ ఛత్రునాయక్ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు అందించిన రూ.15వేల విలువ గల జెర్సీని బుధవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. బొంత సైదిరెడ్డి, మట్టారెడ్డి, లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు న్నారు.

### పాఠశాలకు మైక్ సెట్ అందజేత

నూతనకల్, ఆగస్టు 14 : మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో గల ఎంపీపీఎస్‌కు అదే గ్రామానికి చెందిన తూముల సురేందర్‌రావు కూతురు తూముల దివ్య జ్ఞాపకార్థం రూ.15 వేల విలువైన మైక్ సెట్‌ను బుధవారం అందించారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు కారింగుల రాజు, నాయకులు బయ్య గంగయ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

తిరుమలగిరి, ఆగస్టు 14 : మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ నిర్మాణంలో విద్యార్థి దశ కీలకం : శోభారాణి

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 14 : వ్యక్తిత్వ నిర్మాణంలో విద్యార్థి దశ కీలకమని బాలల పరిరక్షణ విభాగం జిల్లా కౌన్సిలర్ ఎ.శోభారాణి అన్నారు. నాగారంలోని కేజీబీవీలో విద్యార్థినులు చట్టాలు, వారి సమస్యలపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహ్మద్ షిరిన్, డీసీపీయూ లక్ష్మణ్, పుష్పలత, సునీత, శ్రీలత, వెంకటరమణ పాల్గొన్నారు.

## భార్యను చంపిన భర్త

సరిత (ఫైల్)

సూర్యాపేట టౌన్, ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని శ్రీరామ్‌నగర్‌లో బుధవారం భార్యను భర్త హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు గ్రామానికి చెందిన దాసోజు బ్రహ్మచారి డోర్ పాలిష్ వర్క్ చేస్తుంటాడు. అతడి భార్య సరిత(31) ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తుంటుంది. వీరు పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లో అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. గత కొద్దిరోజులుగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతుండగా బ్రహ్మచారి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 6 గంటల సమయంలో బ్రహ్మచారి భార్యతో గొడవకు దిగాడు. మాటా మాటా పెరుగడంతో కోపోద్రిక్తుడైన బ్రహ్మచారి ఇంట్లో ఉన్న జే వైర్‌ను భార్య మెడకు చుట్టి బలంగా లాగడంతో ఊపిరి ఆడక సరిత మృతి చెందింది. సరిత తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు.

### ఎమ్మార్పీఎస్ వియోత్సవ ర్యాలీకి తరలిన నాయకులు

తిరుమలగిరి, ఆగస్టు 14 : హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలిలో పాల్గినడానికి మండల కేంద్రం నుంచి ఆ సంఘం నాయకులు తరలి వెళ్లారు. వారిలో కందుకూరి సోమన్న, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి నేడు ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి, ఆగస్టు 14 : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి నేడు ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేశ్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కాలేజీ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో నేడు బోనాల పండుగ

అర్వపల్లి, ఆగస్టు 14 : మండల కేంద్రంలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగ జరుపనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీరాజ్ ఏఈ బాబురావు ముత్యాలమ్మ గుడి వద్ద మట్టిపోసి చదును చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయుకులు మహారాజ్, రాంబాబు, వెంకటస్వామి, శ్రీకాంత్, శ్రీను, సురేశ్, నగేశ్, సాయిని వీరస్వామి పాల్గొన్నారు.

## కేంద్ర యువ పురస్కార్ గ్రహీతకు సన్మానం

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 14 : పట్టణ వాసి పేరిణి రాజ్‌కుమార్ భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో సన్మానించారు. కార్యక్రమంలో బుర్రి వెంకటేశ్వర్లు, మన వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేశ్, హమీద్ ఖాన్, రాధాకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

కోదాడ రూరల్, ఆగస్టు 14 : ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని పట్టణ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం మార్కండేయులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 99124 51123 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్

హుజూర్‌నగర్, ఆగస్టు 14 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బి. శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన భీమార్జునరెడ్డి బదిలీపై మిర్యాలగూడకు వెళ్లగా.. విద్యాశాఖ కమిషరేట్ నుంచి శ్రీనివాస్‌ను ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మొక్కల పెంపకంతోనే జీవవైద్యం : హెచ్ఎం మంజుల

మోతె, ఆగస్టు 14 : మొక్కల పెంపకంతోనే జీవవైద్యం పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు. మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో పాఠశాల ఆవరణలో, రామాలయం, కాటమరాజుగుడి, పల్లె ప్రకృతివనంలో జీవవైద్య అభివృద్ధి కోసం ఐటీసీ గ్రీన్ క్రాప్ సంస్థలో భాగంగా బుధవారం మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రేణు, గ్రీన్ క్రాప్ సంస్థ మండల ఆర్గనైజర్ భూక్యా వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

కోదాడ రూరల్, ఆగస్టు 14 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని రూరల్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రా రాష్ట్రం నందిగామ సమీపంలోని కీసరవాగు నుంచి కోదాడకు ఏపీ 39 టీ 3999 నంబర్ గల లారీలో ఇసుకను తరలిస్తుండగా మండల పరిధి చిమిర్యాల సమీపంలో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. లారీ డ్రైవర్ గోవిందరావు, ఓనర్ ఆరె శివసత్యనారాయణపై కేసు నమోదు సేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అర్వపల్లి, ఆగస్టు 14 : మండల పరిధిలోని వేల్పుచర్ల స్టేజీ సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందినది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడివెంల గ్రామానికి చెందిన గోల్కొండ లక్ష్మి(65), భర్త బాలనర్సయ్యతో కలిసి బైక్‌పై వ్యక్తిగత పని నిమిత్తం అర్వపల్లికి వచ్చారు. తిరిగి గ్రామానికి వెళ్తుండగా వేల్పుచర్ల స్టేజీ వద్ద ఎన్‌హెచ్-365బీ జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి రాయి ఎక్కగా ఇద్దరు కింద పడిపోయారు. ఈ ఘటనలో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. భర్తకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బాలనర్సయ్యను సూర్యాపేట ఏరియా దవాఖానాకు తరలించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

## చికిత్స పొందుతూ గ్రామ పంచాయతీ వర్కర్ మృతి

పెన్‌పహాడ్, ఆగస్టు 14 : మండల పరిధిలోని ధర్మాపురం గ్రామ పంచాయతీ వర్కర్ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్ఐ రవీందర్ తెలిపిన ప్రకారం. .గ్రామానికి చెందిన నెమ్మాది వెంకన్న (50) గత కొంతకాలంగా ఆనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈనెల 7న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు సూర్యాపేట జనరల్ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కుమారుడు వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్‌గా మంగమ్మ

తిరుమలగిరి, ఆగస్టు 14 : మండల కేంద్రానికి చెందిన కందుకూరి మంగమ్మ ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## పీఆర్టీయూ నూతన కమిటీ ఎన్నిక

అర్వపల్లి, ఆగస్టు 14 : జాజిరెడ్డిగూడెం పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సైదులు, ప్రధాన కార్యదర్శిగా జలగం పురుశోత్తం, అసోసియేట్ అధ్యక్షులుగా శేఖర్, నక్క శైలజ, కార్యదర్శి సురేశ్, మహిళా కార్యదర్శిగా గుంటి మంజులను ఎన్నుకున్నట్లు బుధవారం జరిగిన ఆ సంఘం సర్వ సభ్యుల సమావేశంలో ప్రకటించారు.

## పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

అర్వపల్లి, ఆగస్టు 14 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ డ్రంకెన్ డ్రైవ్‌ను అరికట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ రవి, సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ ఉన్నారు.

## జర్నలిస్టు చంద్రశేఖర్‌కు నివాళి

చంద్రశేఖర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

నూతనకల్, ఆగస్టు 14 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నమస్తే తెలంగాణ ఆత్మకూర్( ఎస్) మండల విలేకరి బోయిళ్ల చంద్రశేఖర్‌కు బుధవారం జర్నలిస్టులు నూతనకల్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నమస్తే తెలంగాణ జిల్లా స్టాఫర్ గుండా శ్రీనువాస్‌గుప్తా, విలేకరులు జలగం మల్లేశ్, ముప్పాని వెంకట నర్సింహారెడ్డి, సతీశ్, శ్రవణ్, ఉపేందర్, సుధీర్, తదితరులున్నారు.

## గుండ్లపల్లి లిఫ్ట్ ప్రారంభం

లిఫ్ట్ ప్రారంభిస్తున్న డీఈ భిక్షం

మఠంపల్లి, ఆగస్టు 14 : ఎగువన కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్లన్నీ నిండుకుండల్లా ఉండడంతో మండలంలోని గుండ్లపల్లి లిఫ్ట్‌ను ఇరిగేషన్ డీఈ భిక్షం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచనతో లిఫ్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా గుండ్లపల్లి, రఘునాథపాలెం, మఠంపల్లి, పెదవీడు, చౌటపల్లి, ఎర్రగడ్డతండా, మేళ్ల చెర్వు తదితర ప్రాంతాల్లోని 7100 ఎకరాలకు నీరందుతుందని తెలిపారు. లిఫ్ట్ ప్రారంభించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంట ఏఈ శ్రీనివాస్, భద్రారెడ్డి, రైతులు, సిబ్బంది ఉన్నారు.

## ఫీడర్ చానళ్లు లేక ఎండిపోయిన చెరువులు

నీరు లేక ఎండిపోయిన కందిబండ ఊరచెరువు

మేళ్లచెర్వు, ఆగస్టు 14 : మండల పరిధిలోని కందిబండ చెరువులకు ఫీడర్ చానళ్లు లేక అడుగంటిపోయాయి. చెరువులను నింపడానికి సాగర్ నీటిని విడుదల చేసినా ఫీడర్ చానళ్లు ల